# ఆణిముత్యాలు

1-1. పరమాత్మ పాంచజన్యం తో సర్వ జీవులను మేల్కొలపే దివ్యనాదాన్ని పలికాడు

1-2. ఏడుపు ఈశ్వరుడి దగ్గర ఏడిస్తే యోగం అవుతుంది.

1-3. భారతీయ వేదాంతం కర్మ తో ప్రచోదనం చెయ్యడానికి కాని కర్మ నుండి జార్చడానికి కాదు

1-4. వేదాంతాన్ని జీవితానికి అన్వయించే శాస్త్రం భగవద్గీత .

2-1. భారత దేశం లో జరిగినంత తత్త్వ విచారణ ఇంకెక్కడా జరగదు

2-2. శ్రీ కృష్ణ పరమాత్మ ఆదర్శం మరియు ఆరాధ్యం – కృష్ణం వందే జగద్గురుం

2-3. సుప్రభాతం మనం ఆయనకి పలకడం కాదు, మనకి ఆయన పలుకుతున్నడు భగవద్గీత తో! నిత్య జాగరూకుడికి మనం సుప్రభాతం పలకడం ఏంటి ?

2-4. మీ బుద్ధులను తోలడానికి శ్రీ కృష్ణ పరమాత్మ ని పట్టుకోండి అని చెప్తున్న అర్జునుడు కూడా మనకి గురువు

2-5. విజ్ఞానం విషయం వైపు తీసుకెళ్ళాలి కాని వివాదాల వైపుకి కాదు

2-6. ఆనందం, అభయం, అమృతత్త్వమే శ్రీ కృష్ణ పరమాత్మ

2-7 దుఃఖ సంయోగం నుండి వియోగమే యోగం, ఆ యోగం ఇచ్చే యోగేశ్వరేశ్వరుడిని నేనే అంతున్నాడు కృష్ణ పరమాత్మ

2-8. అత్యంత సహజంగా బ్రతకమని చెప్పేదే వేదాంతం

2-9. సత్యాన్ని మన ముందర పరచి చూపిస్తున్నాడు స్వామి, తల్లి పిల్లవాడికి

వాడి అనుభవం నుండి చూపించి ఎలా చెప్తుందో అలా!

2-10. మన ఋషులు ఒక్కొక్క మాట లో ఎంత విజ్ఞానము పెట్టారో

2-11. ధర్మాచరణ చేసేవాడికి వేదాంతం. active గా ఉండే వాడికి కానీ passive గా ఉండేవాడికి కాదు. కనుక మనం బ్రతుకులో ఉన్నప్పుడే బ్రతుకుతున్నప్పుడే వేదాంతం భారతీయ మతం కాని after retirement కాదు

2-12. ఏ మతం తత్త్వం వైపు వెళుతుందో దాన్ని ఆధ్యాత్మిక మతం అంటారు .
మతంతో ఆగిపోవద్దు. తత్త్వం వరకు ఎదగండి .
తత్వాన్నే మతంగా కలిగిన మతం భారత దేశం .

2-13. ఆత్మ జ్ఞానం అనేది ప్రతీ college education లో భాగంగా చేస్తే దేశం బాగు పడుతుంది

2-14. ఆత్మ జ్ఞానం మనకి సబంధించని విషయం అనుకోవద్దు. జీవితంలో ప్రతీ అణువులో ప్రతీ కదలికలో మనకు ఉండవలసినది ఆత్మానాత్మవివేకం.

2-15. ఎన్ని జన్మలు వచ్చినా ఎలాంటి జన్మలు వచ్చినా నారయాణుని పైన భక్తి ఉంటే చాలు (చైతన్య ప్రభువు)

2-16. మన చొక్కా చినిగితే చతికిల పడి ఏడవటంలేదు కదా ఎందుకంటే చొక్కా యే మనం కాదు అనే ఎఱుక ఉంది కనుక అలాగే శరీరం వదలడం, దానికి preparedness ఉండాలి

2-17. మొత్తం ప్రపంచంలో పునర్జన్మ మీద అవగాహన, నమ్మకం కలిగిన మతం ప్రప్రధమంగా మనది అని చెప్పవచ్చు

2-18. పవిత్ర భారత దేశంలో మట్టి పిసుక్కునేవాడిని కూడా దేవుడు ఎక్కడ ఉన్నాడు అంటే పరలోకములో అనడు! అంతటా ఉన్నాడు అంటాడు ధైర్యంగా!

అది ఈ దేశంలో నరనరాల్లో ప్రవేశించిన బ్రహ్మాజ్ఞానం

2-19. ఎండిన కట్టె కి ఎలా అయితే అగ్ని త్వరగా అంటుకుంటుందో అలా పవిత్ర భారత దేశంలో కాస్త సాధన గానీ చేస్తే త్వరగా ముక్తి పొందగలం. ఎందరో గొప్ప ఆచర్యులు వేసిన తత్త్వ పునాది అది.

2-20. ఏ ఉపన్యాసం చెప్పుకున్నా అది భగవద్గీత యే అది రామాయణం అయినా, శివతత్త్వం అయినా, దేవీ భాగవతం అయినా, గణేశ తత్త్వం అయినా మరి ఏదైనా సరే ఈ దేశంలో భగవద్గీతయే! ఎందుకంటే భారతీయ ఋషి ఇక్కడ ఒకటి అక్కడ ఒకటి చెప్పడు, ఎక్కడయినా ఒకటే చెప్తాడు అది ఏంటి అంటే సర్వ వ్యాపకమైన ఆత్మ ని తెలుసుకుంటే శాంతి అని!

💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎💎